జాతీయ దిన పత్రిక
# తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..
https://tholivelugu.com/




# విజయ్ విహారం..



## సువర్ణాధ్యాయం మొదలు

సంప్రదాయ బెంగాలీ దోతీ కుర్తాలో అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో నితిన్ నబిన్

- గంగామాత ఆశీస్సులతో చరిత్రాత్మక విజయం
- ఢిల్లీలో బీజేపీ కార్యాలయంలో విజయోత్సవ సభలో ప్రధాని మోదీ
- అస్సాంలో హాట్రిక్‌పై హర్షం.. పుదుచ్చేరిలో ఎన్డీఏను విశ్వసించారని కితాబు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని భారత్ సమర్థంగా ఎదుర్కొంటోందని వెల్లడి
- అంగ్.. బంగ్.. కలింగ్‌లను కలిపి భారత్ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టీకరణ
- కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేలు మహిళల ఆగ్రహాన్ని రుచి చూశాయని చురకలు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల నిరీక్షణ తర్వాత సువర్ణాధ్యాయం మొదలైందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. హింస, భయం, బుజ్జగింపు రాజకీయాలకు స్వస్తి పలికి బెంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన చరిత్రాత్మక విజయాలను ఆయన అపూర్వం, అద్వితీయంగా అభివర్ణించారు.

అంచనాలకు ఏమాత్రం అందని విజయం..! ఒంటరి పోరులో 'దళపతి' విజయ విహారం..! పెరంబూర్, తిరుచిరాపల్లి (ట్రిచీ) ఈస్ట్ రెండు చోట్లా 'విజిల్'మోత! చరిత్ర సృష్టించిన మరో ఎంజీఆర్‌గా విజయ్.. రెండేళ్లలోనే బలమైన రెండు ద్రవిడ పార్టీలను మట్టి కరిపించారు.. పోటీ చేసిన తొలి ఎన్నికల్లోనే గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించారు.. తమిళనాట సరికొత్త చరిత్ర సృష్టించారు.. అధికార పీఠానికి అడుగు దూరంలో నిలిచారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభంజనం సృష్టించింది. దశాబ్దాలుగా రాజకీయాలను శాసిస్తూ వచ్చిన ద్రవిడ పార్టీల కోటలను బద్దలు కొట్టి అతి పెద్ద పార్టీగా టీవీకే అవతరించింది. అధికార పీఠానికి మరొక్క అడుగు దూరంలో నిలిచింది. టీవీకే 107 స్థానాలలో విజయం వైపుగా దూసుకెళ్లి ద్రవిడ పార్టీల శకానికి ముగింపు పలికింది.

- ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సంచలనాలు నమోదు
- ద్రవిడ నేలపై ఎగ్జిట్‌పోల్ అంచనాలు తలకిందులు
- తొలి ఎన్నికల్లోనే 'జననాయగన్' జయకేతనం
- 107 సీట్లతో అతిపెద్ద పార్టీగా టీవీకే అవతరణ
- సిట్టింగ్‌స్థానం కొళత్తూర్‌లో స్టాలిన్‌కు ఎదురుదెబ్బ
- వెస్ట్ బెంగాల్‌లో తొలిసారి పాగా వేసిన బీజేపీ
- భవానీపూర్ స్థానంలో మమతకు పరాజయం
- కేరళలో లెఫ్ట్‌కు షాక్.. యూడీఎఫ్‌కు పగ్గాలు
- అస్సాంలో కమలం.. పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్
- శిష్యుడి చేతిలో రెండోసారి పరాజయం
- 35 ఏండ్లలో తొలిసారి ఓటమిపాలు

**తమిళ నాడు (234)**

| కూటమి పార్టీలు | 2026 | 2021 | తేడా |
|---|---|---|---|
| టీవీకే | 107 | - | +107 |
| డీఎంకే+ | 74 | 159 | -85 |
| ఏఐడీఎంకే+ | 53 | 75 | -22 |
| ఇతరులు | 1 | 0 | +1 |

★ మ్యాజిక్‌ఫిగర్ - 118

**పశ్చిమ బెంగాల్ (293/294)**

| కూటమి పార్టీలు | 2026 | 2021 | తేడా |
|---|---|---|---|
| బీజేపీ+ | 206 | 77 | +129 |
| టీఎంసీ+ | 81 | 214 | -133 |
| కాంగ్రెస్ | 2 | 0 | +2 |
| ఇతరులు | 4 | 2 | +2 |

★ మ్యాజిక్‌ఫిగర్ - 148





హైదరాబాద్: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ తమిళనాడులో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం 234 స్థానాల్లో 107 సీట్లను గెలుచుకొని విజయ ఢంకా మోగించింది. అధికార డీఎంకే కూటమి 74 స్థానాలకు పరిమితమయ్యింది.

## కమ్యూనిస్టుల పాలన కనుమరుగు?

**దేశంలో వామ పక్షం సీఎం లేకపోవడం 50 ఏండ్లలో ఇదే తొలిసారి**



న్యూఢిల్లీ, మే 4: దేశ చరిత్రలో 50 ఏండ్ల తరువాత మొదటిసారి కమ్యూనిస్టులు పరిపాలనలో లేకుండా పోయారు. వారి చివరి కోట కేరళలో

## తమిళనాడులో ఓటమిపై స్పందించిన స్టాలిన్

- ప్రజా తీర్పును గౌరవిస్తున్నామన్న డీఎంకే అధినేత
- ఇప్పటి దాకా సమర్ధ పాలన అందించాం, ఇక నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్న స్టాలిన్
- జీవితంలో ఎన్నో గెలుపోటములు చూశానన్న స్టాలిన్



## ఎన్టీఆర్ బాటలో విజయ్!..

**పార్టీ స్థాపించిన రెండేండ్లకే అధికారం**

**ఎన్టీఆర్ తర్వాత రెండో వ్యక్తిగా రికార్డు**

చెన్నై, మే 4: తమిళనాడులో అధికార పీఠం ఎక్కడానికి కొన్ని అడుగుల దూరంలో మాత్రమే ఉన్న విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ రాజకీయంగా మరో చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది.

## ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..

- వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం
- ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని ఆదేశం
- అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టీకరణ

రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వాహనం కొనుగోలు చేసిన చోటే రిజిస్ట్రేషన్ పూర్తిచేసేలా, వాహన డీలర్లనే అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా కేవలం 24 గంటల్లోనే



## కేరళలో కాంగ్రెస్ గెలుపు..

- తాను చేసిన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ రేవంత్ రెడ్డి ట్వీట్
- తన ప్రచారం సందర్భంగా ప్రజలు ఎంతో అభిమానం చూపించారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ, కేరళలు ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన రాష్ట్రాలని వ్యాఖ్య
- కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికారన్న సీఎం

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి తెలంగాణ ముఖ్యమంత్రి



## కరెంట్ అక్రమాలపై సీబీఐ!

- జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఆధారంగా విచారణ
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి
- ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపై నివేదిక సీబీఐకి అప్పగించాలని తీర్మానం
- భూముల మార్కెట్ ధరలు,రిజిస్ట్రేషన్ చార్జీల పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 26వ తేదీలోగా కొత్త ధరలు,చార్జీలు ఖరారు చేయాలని ఆదేశం

Telangana

# తొలివెలుగు

జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

## ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం, ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ నిర్ణయంతో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పనుంది.సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం సూచించారు. ఏఐని సమర్థంగా వాడుకునేందుకు నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను ఎలా వినియోగిస్తుందో అధ్యయనం చేసి, ఏపీలోనూ ఆ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.రాష్ట్రంలో తీవ్రమవుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'అవేర్' సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వడదెబ్బ తగలకుండా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి జిల్లా కలెక్టర్‌కు తక్షణ అవసరాల నిమిత్తం రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, బోర్ల మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు కాల్ సెంటర్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిశాక, 'అవేర్' డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాల వివరాలను మత్స్యకారులకు తెలియజేయాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేరళలో కాంగ్రెస్ గెలుపు..

రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. తాను కేరళలో ప్రచారం చేసిన ఫొటోలను కూడా పంచుకున్నారు. కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని పేర్కొన్నారు. ఇందుకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారకులు అంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు కూడా అభినందనలు తెలిపారు.తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ఎంతోమంది యూడీఎఫ్ మద్దతుదారులు, కేరళ ప్రజలు తనపై ఎంతో అభిమానం చూపించారని గుర్తు చేసుకుని రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిని విశ్వసిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా దశాబ్ద కాలం పాటు అన్యాయాన్ని ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికాయని అన్నారు.కేరళలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రగతిశీల పాలన, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. యూడీఎఫ్‌ను కేరళ ప్రజలు ఆదరించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ అన్నారు. ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు.

## ఎన్టీఆర్ బాటలో విజయ్!..

పార్టీ స్థాపించిన రెండేండ్లకే ఏ పార్టీ అయినా అధికారం దక్కించుకోవడం అంత సులభం కాదు. దీంతో చరిత్రలో ఆ ఫీట్ సాధించిన రెండో వ్యక్తిగా విజయ్ నిలవనున్నారు. తమిళనాడులో విజయ్ విజయం చూస్తుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దిగ్గజ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తప్పక గుర్తుకు వస్తారు. ఆయన కూడా తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేసి, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి ఏపీలో అధికారంలోకి వచ్చారు. వీరిద్దరికీ కూడా పలు పోలికలు ఉన్నాయి. ఇద్దరూ సినీ రంగానికి చెందిన వారే. ఇద్దరూ కూడా పార్టీ స్థాపించిన కొద్ది కాలానికే అధికారానికి చేరువయ్యారు. తమిళనాడులో తొలుత దివంగత ముఖ్యమంత్రి, నటుడు ఎంజీ రామచంద్రన్ వీరిద్దరికీ రాజకీయాల్లో ఆదర్శంగా పేర్కొనవచ్చు. రెండేండ్ల క్రితం తన టీవీకే పార్టీని స్థాపించిన విజయ్ ఎన్టీఆర్ మార్గంలోనే పయనించారు. రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసి, నటుడిగా ఉన్న తనపై అభిమానాన్ని రాజకీయ అభిమానంగా మార్చుకుని అతి పెద్ద పార్టీగా ఘన విజయం సాధించారు. సినీనటులు రాజకీయ పార్టీలు పెట్టి అధికారంలో భాగస్వాములు కావడం దక్షిణాదిలో కొత్తేమీ కాదు. గతంలో పలువురు నటులు రాజకీయ ప్రవేశం చేసినా దీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగలేక పోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ నటుడు చిరంజీవి 2008లో ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. 2009 ఎన్నికల్లో 18 సీట్లు మాత్రమే నెగ్గారు. తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న చిరంజీవి 2011లో తన పార్టీని కాంగ్రెస్‌లో కలిపేశారు. అతని సోదరుడు పవన్ కల్యాణ్ 2014లో ఏపీలో జనసేన పార్టీని స్థాపించారు. 2019లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తాను పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లో ఓడిపోయారు. 2024లో ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేసిన జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లో విజయం సాధించి 100 శాతం విజయాన్ని సాధించింది. తమిళనాడులో వెటరన్ నటుడు కమల్‌హాసన్ మక్కల్ నీది మయ్యం పార్టీని 2018లో స్థాపించారు.

# బెంగాల్‌లో సువర్ణాధ్యాయం మొదలు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సోమవారం ఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో భారీ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి మోదీ పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టిన తొలి ఎన్నికల్లోనే కార్యకర్తలకు ఆయన ఇచ్చిన మార్గదర్శనం సత్తా చాటిందని మోదీ ప్రశంసించారు. బెంగాల్, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు మోదీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహారాష్ట్ర, గుజరాత్, నాగాలాండ్, త్రిపుర ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పట్టం కట్టిన ప్రజలకు సైతం కృతజ్ఞతలు చెప్పారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినా, 'మదర్ ఆఫ్ డెమోక్రసీ'కి భారత్ ఎందుకు మాతృభూమిగా ఉందో ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు ప్రపంచానికి చాటిచెప్పాయన్నారు. గతేడాది బిహార్ ఎన్నికల సమయంలో గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఎన్డీఏ ప్రభంజనం విస్తరిస్తుందని తాను చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయని చెప్పారు. గంగామాత తోపాటు బ్రహ్మపుత్ర, కామాఖ్యా మాతల ఆశీర్వాదం తమపై మెండుగా ఉందన్నారు. అందుకే అస్సాం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి హ్యాట్రిక్ విజయం సాధ్యమైందన్నారు. పుదుచ్చేరిలో గత ఐదేళ్లలో ఎన్డీఏ అమలు చేసిన విజన్‌కు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇ చ్చారన్నారు. ప్రస్తుతం దేశంలో 23 రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని, 'నాగరిక్ దేవో భవ'(ప్రజలే దేవుళ్లు) అనే మంత్రంతో పనిచేస్తున్నామని చేశారు.



**శ్యామాప్రసాద్ కల సాకారం**

పశ్చిమ బెంగాల్‌ను భారత్‌లో అంతర్భాగంగా ఉంచేందుకు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ తన జీవితాన్ని ధారపోశారని మోదీ గుర్తుచేశారు. 1951లో 'దేశం కోసం జీవించాలి, దేశం కోసం మరణించాలి'అన్న ఆశయంతో ఆయన ప్రారంభించిన ప్రస్థానం, నేటి చారిత్రక విజయంతో ఆయన కల సాకారమైందన్నారు. బెంగాల్ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైందని, నేటి నుంచి భయం నుంచి విముక్తి పొందిందని 'బాంగ్లాయ్ పోరిబోర్తన్ హోయే గెచే'(బెంగాల్‌లో మార్పు వచ్చేసింది) అని నినదించారు. వందేమాతరం 150వ వసంతంలో భరతమాతకు, బంకించంద్ర ఛటర్జీకి, అరవిందుడికీ బెంగాల్ ఓటర్లు చారిత్రక నివాళి అర్పించారన్నారు. ఇకపై అభివృద్ధి, విశ్వాసం, కొత్త ఆశలు బెంగాల్‌లో అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తాయన్నారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారుల ఆటకట్టిస్తామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వం తొలి కేబినెట్‌లోనే పేదలకు ఉచిత వైద్యం అందించే 'ఆయుష్మాన్ భారత్'పథకానికి పచ్చజెండా ఊపుతామని స్పష్టం చేశారు.

**అంగ్, బంగ్, కలింగ్...**

ప్రపంచవ్యాప్తంగా ఒకవైపు యుద్ధ సైరన్లు మోగుతూ, అస్థిరత, అరాచకం రాజ్యమేలుతున్న తరుణంలో, పశ్చిమాసియా సంక్షోభం వెంటాడుతున్నా.. భారత ప్రజలు మాత్రం స్థిరత్వం కోసం ఓటు వేశారని మోదీ విశ్లేషించారు. వికసిత భారత్ లక్ష్యంగా దేశం ఏకతాటిపై నిలబడి సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొంటోందని చెప్పారు. ప్రాచీన భారతదేశంలో అంగ్ (బిహార్), బంగ్ (బెంగాల్), కలింగ్ (ఒడిశా) రాష్ట్రాలు ఆర్థిక, రాజకీయ, వాణిజ్య మూలస్తంభాలుగా ఉండేవని గుర్తుచేశారు. ఆసియా ఖండం మొత్తం కళింగ ఓడరేవుల ద్వారా వాణిజ్యం సాగేదని, బెంగాల్ సాంస్కృతిక కేంద్రంగా ఉండేదని గుర్తుచేశారు. బానిసత్వంలో ఆ స్తంభాలు బలహీనపడ్డాయని, ఇప్పుడు మళ్లీ ఆ మూడు ప్రాంతాల ప్రజలు బీజేపీని ఎంచుకోవడం ద్వారా వికసిత భారత్‌కు బాటలు వేస్తున్నారని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

**మహిళా వ్యతిరేకులకు గుణపాఠం**

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు ప్రయత్నించిన రాజకీయ పక్షాలు మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని తాను ముందే హెచ్చరించానని గుర్తుచేశారు. అన్నట్లుగానే కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే ఆ ఆగ్రహాన్ని రుచి చూశాయన్నారు. మహిళా విరోధిగా ముద్రపడిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి సైతం యూపీలో మహిళలు తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. కేరళలో కమ్యూనిస్టుల పదేళ్ల దుష్పరిపాలనను ప్రజలు తిరస్కరించారని, అయితే వచ్చే ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్‌కు కూడా మహిళలు తగిన సమాధానం ఇస్తారన్నారు. నేడు దేశంలో ఒక్క రాష్ట్రంలో కూడా కమ్యూనిస్టు ప్రభుత్వం లేకపోవడం కేవలం రాజకీయ మార్పు కాదని, ప్రజల ఆలోచనా విధానంలో వచ్చిన భారీ మార్పు అని మోదీ విశ్లేషించారు. యావత్ ప్రపంచం, దేశం కమ్యూనిజాన్ని, అడవుల్లో అంతరించిపోతున్న మావోయిజాన్ని తిరస్కరించినప్పటికీ, కాంగ్రెస్ మాత్రం అదే భావజాలాన్ని అక్కున చేర్చుకుంటూ విపరీత దిశలో పయనిస్తోందని ధ్వజమెత్తారు.

# కరెంట్ అక్రమాలపై సీబీఐ!

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో పాటు యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ మదన్ బి.లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా..వీటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ కోరాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. జస్టిస్ లోకూర్ నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని కూడా కేబినెట్ తీర్మానించింది. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్



రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం. మంత్రివర్గ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు.

**కొనుగోళ్లు, నిర్మాణం పేరిట నిధుల దుర్వినియోగం**

'తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంది. అలాగే 4000 మెగావాట్ల యాదాద్రి, 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ వ్యవహారాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం కింద జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో అదే ఏడాది జూలైలో ఆయన విచారణ నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో జస్టిస్ లోకూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా, అదే ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వానికి 114 పేజీల నివేదికను సమర్పించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలు తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది.

## కమ్యూనిస్టుల పాలన కనుమరుగు?

జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్ష కూటమి పరాజయం పొందింది. 1977 తరువాత దేశంలో కమ్యూనిస్టులు అధికారంలో లేకపోవడం ఇదే మొదటిసారి. ఒకప్పుడు దేశ రాజకీయాలలో కీలకంగా వ్యవహరించిన ఎర్ర సోదరులు నేడు అక్కడక్కడా కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్), వంటి పార్టీలు సంస్థాగతంగా తమ ఉనికిని చాటుకుంటున్నప్పటికీ జాతీయస్థాయిలో వాటి ప్రభావం క్రమంగా తగ్గిపోయింది. 1980 దశకంలో సీపీఎం నేతృత్వంలో వామపక్ష పార్టీలు కేరళ, త్రిపురతోపాటు పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్నాయి. లోక్‌సభకు 2004లో జరిగిన ఎన్నికల్లో 60 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రతిపక్షంగా కీలకపాత్ర పోషించారు.

**పశ్చిమ బెంగాల్‌లో 34 ఏండ్లు**

దేశంలోని ఒక రాష్ట్రంలో నిరంతరాయంగా సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నది సీపీఎం పార్టీ ఒక్కటే. పశ్చిమ బెంగాల్‌లో నిరాటంకంగా 34 ఏండ్లపాటు 1977 నుంచి 2011 వరకు ఆ పార్టీ అధికారంలో కొనసాగింది. దివంగత జ్యోతిబసు 1977 నుంచి 2000 సంవత్సరం వరకు 23 ఏండ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తరువాత బుద్ధదేవ్ భట్టాచార్య అధికార పగ్గాలు అందుకున్నారు. ఆయన నేతృత్వంలో 11 ఏండ్లు సాగిన కమ్యూనిస్టుల పాలన మమతా బెనర్జీ ప్రవేశంతో కుప్పకూలింది. ఆ తరువాత మరెన్నడూ బెంగాల్‌లో కమ్యూనిస్టులు తమ ప్రభావం చూపలేకపోయారు. బెంగాల్ తరువాత త్రిపురలో సైతం వామపక్షాలు సుదీర్ఘకాలం పాలన సాగించాయి. 1993 నుంచి 2018 వరకు 25 ఏండ్లపాటు అధికారంలో ఉన్నారు. 1993లో మొదటిసారి 60 సీట్లకుగాను 44 సీట్లు గెలిచి కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారు.

## విజయ్ విహారం..

పోటీచేసిన రెండు స్థానాల్లో విజయ్ విజయం సాధించగా.. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తమిళనాడు సీఎం స్టాలిన్ పరాజయం పాలయ్యారు.

ఇక, దేశవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠకు గురిచేసిన పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కంచుకోటలో బీజేపీ కూటమి తొలిసారిగా పాగా వేసింది. మొత్తం 294 సీట్లలో 208 స్థానాలను గెలుచుకొని అధికారాన్ని చేజిక్కించుకొన్నది. భవానీపూర్ నుంచి పోటీ చేసిన మమత.. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. కేరళలో లెఫ్ట్ కూటమికి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గండి కొట్టింది. 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కేరళలో.. యూడీఎఫ్ కూటమి 89 స్థానాల్లో గెలుపొందగా, ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలకే పరిమితమయ్యింది. అస్సాం లో బీజేపీ ఘన విజయం సాధించింది. 126 స్థానాల్లో బీజేపీ కూటమి 102 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ కూటమి 21 స్థానాలకు పరిమితమయ్యింది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్ కూటమి మ్యాజిక్ మార్కును దాటింది.

### తమిళనాడులో ఓటమిపై స్పందించిన స్టాలిన్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై డీఎంకే పార్టీ అధినేత ఎంకే స్టాలిన్ స్పందించారు. ఆయన ఓటమిని అంగీకరించారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని అన్నారు. విజేతలకు ఆయన అభినందనలు తెలిపారు. డీఎంకే ఇక నుంచి ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ, ప్రభావవంతమైన ప్రతిపక్షంగా పనిచేస్తుందని అన్నారు. గత ఐదేళ్ల తమ పాలనలో ప్రజల కోసం ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని, సుపరిపాలన అందించామని అన్నారు.ఇన్నాళ్లు సమర్థవంతంగా పాలన అందించామని, ఇక నుంచి నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని పేర్కొన్నారు. తాము చేపట్టిన అభివృద్ధి పనులను చూపించి ప్రజలను ఓట్లు అడిగామని తెలిపారు. తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వాటిని కొనసాగిస్తామని హామీ కూడా ఇచ్చామని అన్నారు. కానీ తీర్పు తమకు అనుకూలంగా రాలేదని అన్నారు.తన రాజకీయ జీవితంలో అద్భుత విజయాలు చూశానని, అలాగే ఓటములను కూడా చూశానని పేర్కొన్నారు. ఇకముందు డీఎంకే రాజకీయ ప్రయాణం ఎలాంటి తడబాటు లేకుండా కొనసాగుతుందని స్టాలిన్ పేర్కొన్నారు.

జాతీయ దిన పత్రిక
# తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..



## రాజాపేటలో మిన్నంటిన కమలదళం సంబరాలు

**- పశ్చిమ బెంగాల్‌లో ఘన విజయం పట్ల హర్షం - మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**తొలివెలుగు, రాజాపేట:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయం సాధించడం పట్ల రాజాపేట మండలంలో బీజేపీ శ్రేణుల హర్షాతిరేకాలు మిన్నంటాయి. సోమవారం మండల కేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో బాణాసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ విజయం ప్రధాని మోదీ గారి సుపరిపాలనకు, పార్టీ జాతీయ నాయకత్వానికి దక్కిన గౌరవమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, మాజీ అధ్యక్షుడు కాయితి బాలరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, రాజాపేట పట్టణ అధ్యక్షుడు శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్కారు బడి.. ప్రగతి ఒడి!

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం**

**- పదింట నూరు శాతం ఉత్తీర్ణతపై పాలకవర్గం హర్షం**

**- ఉత్తమ విద్యార్థులు, ఉపాధ్యాయులకు సత్కారం**



**తొలివెలుగు, రాజాపేట:** ప్రభుత్వ పాఠశాలలు సైతం ప్రైవేటుకు దీటుగా రాణిస్తున్నాయని రాజాపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి (ఎస్ ఎస్ సీ) పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ అద్భుత ఫలితాలను సాధించిన సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు, ఉపసర్పంచ్ నమిలే కేదారి, వార్డు సభ్యులు పాల్గొని.. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని (హెచ్ఎం) శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోయ మధు మాట్లాడుతూ.. నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంలో అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, భవిష్యత్తులోనూ పాఠశాల కీర్తిని మరింత ఇనుమడింపజేసేలా మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా శ్రీ వేంకటేశ్వర విగ్రహ ప్రతిష్ఠ

**- వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు - భారీగా తరలివచ్చిన భక్తులు..**

**- జయజయధ్వానాలతో మార్మోగిన రేణిగుంట**



**తొలివెలుగు, రాజాపేట:** రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. బోళ్ల ఇందిరా నర్సిరెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు పలువురు పుణ్య దంపతులు, భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఉదయం 6 గంటల నుంచే గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 11:45 గంటల శుభ ముహూర్తాన చలివేదుల రాజేశ్వర శర్మ, జోషి మల్లికార్జున శర్మ బృందం వేదమంత్రాల మధ్య స్వామి వారి మూలమూర్తి, యంత్ర ప్రతిష్ఠను నిర్వహించారు. అంతకుముందు ధ్వజారోహణం, జలాధివాసం, పుష్పాధివాస కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. గుత్త రజిని జగన్ రెడ్డి, తోకల అశ్విని కరుణాకర్ రెడ్డి పుణ్య దంపతులు ప్రతిష్ఠా కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం బలిహరణ, పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రేగొండ పాండురంగం, బోళ్ల ఇందిరా నర్సిరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, రేణిగుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నేతన్నల ఆరోగ్యమే లక్ష్యం

**- రఘునాథపురంలో ప్రత్యేక వైద్య శిబిరం**

**- సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం**

**- ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ప్రోగ్రాం అధికారి**





**తొలివెలుగు, రాజాపేట:** మగ్గంపై శ్రమిస్తూ అనారోగ్య సమస్యల బారిన పడుతున్న చేనేత కార్మికుల సంక్షేమార్థం రాజాపేట మండలంలోని రఘునాథపురంలో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం శారీరక శ్రమ చేసే నేతన్నలు తమ ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియన్ పరీక్షలతో పాటు ఆర్థోపెడిక్, కంటి పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహించారు. సుమారు 99 మంది చేనేత కార్మికులు ఈ సేవలను వినియోగించుకున్నారు. కాగా, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీ కృష్ణ శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోస్సెస్ రాజ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కిరణ్, ఆర్థోపెడిక్ డాక్టర్ కిరణ్, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ నబీలా, సూపర్వైజర్ విజయలక్ష్మి, సిబ్బంది చైతన్య, మానస, ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్లు ఉపేందర్, కవిత, టీబి సూపర్వైజర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్స్‌రే టెక్నీషియన్ ఉమేష్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**- పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు**



**తొలివెలుగు, రాజాపేట:** మండల కేంద్రంలో వరిమడ్ల నిర్మల నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం సోమవారం వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగింది. ఈ శుభకార్యానికి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నమిల కేదారి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ పాల్గొని నూతన గృహాన్ని సందర్శించారు. పేదల సొంతింటి కల నెరవేరడం సంతోషదాయకమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐరెని నవీన్ కుమార్, పార్టీ నాయకులు స్వామి, మహేష్, ప్రశాంత్, కిషోర్ తదితరులతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరీశ్‌రావుపై వ్యాఖ్యలు.. గుట్టలో నిరసన జ్వాలలు

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దిష్టిబొమ్మ దహనం - బీఆర్ఎస్ శ్రేణుల నిరసన ర్యాలీ.. 'ఖబడ్దార్' అంటూ నినాదాలు**



**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ఐలయ్య తీరును నిరసిస్తూ సోమవారం యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై 'బీర్ల ఐలయ్య డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించిన గులాబీ శ్రేణులు, ప్రధాన కూడలి వద్ద ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, వివిధ శాఖల మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన హరీశ్‌రావుపై అధిష్ఠానం మెప్పు కోసం నోరు పారేసుకోవడం సరికాదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నామని విర్రవీగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటి వరకు 30 శాతం వరి ధాన్యం కూడా కొనుగోలు చేయలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కన్రుకాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఐలయ్య వెంటనే హరీశ్‌రావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ మాజీ జనరల్ సెక్రటరీ పాపట్ల నరహరి, యువజన నాయకులు ముక్కర్ల సతీష్ యాదవ్, బాలయ్య, సర్పంచ్ గడ్డం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం





**- పదో తరగతి టాపర్లకు ఎంఈఓ ఘన సన్మానం**

**- మొదటి 10 స్థానాల్లో నిలిచిన వారికి, 500 పైగా మార్కులు సాధించిన వారికి గుర్తింపు**

**- భవిష్యత్తు లక్ష్యాలపై విద్యార్థులకు దిశానిర్దేశం**

**తొలివెలుగు, రాజాపేట:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని రాజాపేట మండల విద్యార్థులు నిరూపించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. మండల వ్యాప్తంగా మొదటి పది స్థానాల్లో నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులతో పాటు, 500కు పైగా మార్కులు సాధించిన సుమారు 100 మంది విద్యార్థులను మండల విద్యాశాఖ తరఫున అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం మార్కులతోనే ఆగిపోకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. పైచదువుల విషయంలో విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, వారి సూచనలు పాటిస్తూ రాణించాలని కోరారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.మనోజ్ కుమార్, తద్క రాజు, విజయలక్ష్మి, ఎల్.రవీంద్రా రెడ్డి, కె.కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాడి పరిరక్షణ.. రైతన్నకు అగ్నిపరీక్ష

**- భగభగమంటున్న భానుడు.. ఉక్కిరిబిక్కిరవుతున్న మూగజీవాలు**

**- వేడిమి నుంచి రక్షించేందుకు పలు తాత్కాలిక ఏర్పాట్లు**

**తొలివెలుగు, రాజాపేట:** ప్రచండ భానుడి ప్రతాపానికి యావత్ జీవకోటి విలవిలలాడుతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పతాకస్థాయికి చేరుకుంటుండటంతో మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మనుషులైతే ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేందుకు పలు మార్గాలు అన్వేషిస్తున్నారు. కానీ, నోరులేని మూగజీవాల పరిస్థితి దయనీయంగా మారింది. తమ జీవనాధారమైన పాడి పశువులను ఎండబారి నుంచి కాపాడుకునేందుకు రాజాపేట మండలంలోని రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మండలంలో చాలామంది రైతులు పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే, పశువులకు సరైన వసతులు లేకపోవడం ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది. పక్కా కొట్టాలు లేనివారు, కేవలం ఇనుప రేకులతో షెడ్లు ఏర్పాటు చేసుకున్న రైతులు ఎండ వేడికి ఆందోళన చెందుతున్నారు. రేకులు వేడెక్కి షెడ్లలోని పశువులు ఉక్కిరిబిక్కిరి అవుతుండటంతో.. వాటిని కాపాడుకునేందుకు రైతులు పలు తాత్కాలిక ఉపశమన చర్యలు చేపడుతున్నారు. పశువుల కొట్టాల చుట్టూ పరదాలు, పాత బట్టలు కట్టి, వాటిపై ఎప్పటికప్పుడు నీళ్లు చల్లుతున్నారు. షెడ్ల పైన ఎండు గడ్డి, ఆకులు వేసి పదేపదే నీటితో తడుపుతూ లోపల చల్లదనం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. అంతేకాకుండా, ఒకటి రెండు పాడి గేదెలు, ఆవులు ఉన్న సన్నకారు రైతులు మరింత శ్రద్ధ తీసుకుంటున్నారు. చెట్ల నీడలో వాటిని కట్టేయడంతో పాటు, పశువుల వీపుపై గోనె సంచులు కప్పి అవి ఆరిపోకుండా గంటగంటకూ నీళ్లు చల్లుతున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా తమ మూగజీవాలకు ఎలాంటి వడదెబ్బ తగలకుండా ఉండేందుకు రైతన్నలు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.



# పట్టణ ప్రగతిలో భాగస్వాములు కావాలి

**- మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారం**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి :** పురపాలక సంఘం అభివృద్ధిలో కో-ఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లతో కలిసి సమన్వయంతో పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పురపాలక కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన సభ్యులు మద్ది మధుసూదన్ రెడ్డి, బోడ రమాదేవిలతో పాటు మైనార్టీ కోటాలో ఎన్నికైన సయ్యద్ ఎజాజ్, మహమ్మద్ రసూల్ బి జహంగీర్ లతో మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన పేదలందరికీ చేరేలా సభ్యులు కృషి చేయాలన్నారు. పట్టణ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీరామ మంజుల, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, బత్క లింగస్వామి యాదవ్, కర్నాటి వరలక్ష్మి, రాపోల్ కావ్య, దేవరాయ కుమార్, జింకల లావణ్య, కుడికాల అఖిల, సూరపల్లి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

**- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి:** మండల, పట్టణాల సమగ్ర అభివృద్ధియే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పట్టణ ప్రగతికి నిధులు, చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యం లో నిర్మించిన 'మోడల్ ఇందిరమ్మ ఇల్లు'ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలనలో గ్రామాలు, పట్టణాలు మహర్దశ సాధిస్తున్నాయని, నియోజకవర్గంలో రూ. 12 కోట్లతో మినీ ట్యాంక్ బండ్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పోచంపల్లిని పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం విద్యుత్, తాగునీటి సరఫరాపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల మరమ్మతులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లో వోల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం చేయరాదని, రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాక మల్లేష్ యాదవ్, భారత లవకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
# తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..



## అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**- ప్రజావాణిలో 60 దరఖాస్తుల స్వీకరణ**

**- క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి**

**తొలివెలుగు, యాదాద్రిభువనగిరి:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'ప్రజావాణి' దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డిలతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 60 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. వచ్చిన అర్జీలలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 42 ఉండగా.. సర్వే ల్యాండ్ రికార్డులు 6, పంచాయతీ రాజ్ 2, కోఆపరేటివ్ 2 చొప్పున ఉన్నాయి. మిగిలిన శాఖలకు ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్ఓ జయమ్మ, డీఆర్డీఓ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు నీడ!

**- నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేయిస్తా: సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**

**- ఘనంగా వల్లబోతు శంకరమ్మ దంపతుల గృహప్రవేశం**

**తొలివెలుగు, చౌటుప్పల్ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. మండల పరిధిలోని ధర్మోజి గూడెం గ్రామంలో వల్లబోతు శంకరమ్మ - స్వామి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులు ఈ ఇంటిని నిర్మించుకున్నారని తెలిపారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారదలింగస్వామి, రాచకొండ భార్గవ్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ, మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, ఐతరాజు సత్తయ్య, ఊదరి శంకర్, వల్లబోతు భాస్కర్, చెన్నోజు విజయ్ చారి, ఊదరి ఇస్తారి, ఊదరి పోషయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊదరి నర్సింహ, ఊదరి స్వామి, వల్లబోతు లింగయ్య, డాకోజి సతీష్, వంగూరి సురేష్, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల్లో లక్ష్యం దాటాలి

**- ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలు ఉండాలి**

**- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎంపీడీవో రాములు హెచ్చరిక**

**తొలివెలుగు, రామన్నపేట:** మండలంలో ఉపాధి హామీ పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రాములు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కార్యాల యంలో సర్పంచులు, పంచాయ తీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ప్రతి గ్రామంలో విధిగా కనీసం 100 మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. పనుల పర్యవేక్షణలో ఫీల్డ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని, కూలీల సంఖ్యను పెంచేందుకు తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కార్మికుడికి ఉపాధి కార్డు కల్పించి, వారికి పని చూపెట్టాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయకపోతే నిధుల మంజూరులో ఇబ్బందులు ఎదురవుతాయని, పర్యవేక్షణను మరింత ముమ్మరం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ మండల సిబ్బంది పాల్గొన్నారు.



## కక్కిరేణి రైతన్న కంటతడి!

**- ధాన్యం కొనుగోలు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముట్టడి**

**- వారాల తరబడి కల్లాల్లోనే నిరీక్షణ.. పట్టించుకోని అధికార యంత్రాంగం**



**తొలివెలుగు, రామన్నపేట:** రుతుపవనాల రాక ముందే ధాన్యం విక్రయించి ఇంటికి చేరుదామనుకున్న కక్కిరేణి గ్రామ రైతులు.. ప్రభుత్వ ఉదాసీనతతో రోడ్డెక్కారు. తమ పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో సేకరించడం లేదని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పదిహేను రోజులుగా ధాన్యం కుప్పలపైనే పగలు, రాత్రి కాపలా కాస్తున్నామని, అకాల వర్షాల భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న అధికారులు సాకులు వెతుకుతున్నారే తప్ప, కాంటా వేయడం లేదని ధ్వజమెత్తారు. ధాన్యం నిల్వలు ఎక్కువ అవ్వడం వల్ల మొలకలు వచ్చే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి కక్కిరేణి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## నిరుద్యోగులకు వరం.. కుంభం ఫౌండేషన్ మెగా జాబ్ మేళా

**- 3,500 ఉద్యోగాలతో బృహత్తర కార్యక్రమం**

**- మే 8, 9, 10 తేదీల్లో నిర్వహణ.. పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్**

**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి/యాదాద్రిభువనగిరి:** నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి మార్గం చూపాలనే లక్ష్యంతో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో భువనగిరిలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దాదాపు 20 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ మేళాకు హాజరవుతారని, సుమారు 3,500 ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పదో తరగతి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా చదివిన అర్హులైన నిరుద్యోగులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు లవకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మరి నరసింహారెడ్డి, గుణిగంటి రమేష్ గౌడ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడిగంట వెంకటేష్ గౌడ్, పట్టణ నాయకులు కుడికల రామ్ నరసింహ, జితేందర్ రెడ్డి, రుద్ర చంద్రప్రకాష్, కో-ఆప్షన్ సభ్యుడు మద్ది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై 'గులాబీ' గర్జన

**- రామన్నపేట తహసీల్దార్ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ధర్నా**

**- క్వింటాకు 5 కిలోల తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం**

**తొలివెలుగు, రామన్నపేట:** రామన్నపేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. నెల రోజులుగా మార్కెట్ యార్డుల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయినా ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వెళ్లిన ధాన్యంలో తరుగు పేరుతో క్వింటాకు 5 కేజీల చొప్పున కట్ చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, తక్షణమే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, గొలుసుల సత్తయ్య, పులిపలుపుల వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్కే చాంద్, మందడి సాగర్ రెడ్డి, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, పిట్టె కృష్ణారెడ్డి, అలాగే పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కమల వికాసం.. చౌటుప్పల్‌లో సంబరం






**- బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఫలితాలపై బీజేపీ శ్రేణుల హర్షం**

**- మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి వేడుకలు**

**తొలివెలుగు, చౌటుప్పల్ :** పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడంపై చౌటుప్పల్ మున్సిపల్, రూరల్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ శ్రేణులు బాణాసంచా కాల్చి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు ఎంతో అవసరమన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకానికి ఈ ఫలితాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. 2028లో తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, రూరల్ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, రమణగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, చినుకుని మల్లేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాలకుర్ల జంగయ్య రెడ్డి, సర్పంచులు నందగిరి వెంకటేశం, బోయ మహేంద్ర, కౌన్సిలర్లు పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, బుడ్డ సురేష్, ఉడుగు వెంకటేశం, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, గోషిక నీరజ, దిండు భాస్కర్, రాధారపు సత్తయ్య తదితరులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు





**- ?మే చివరికల్లా 80 శాతం సేకరణ పూర్తి కావాలి**

**- ?అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తొలివెలుగు, ?యాదాద్రిభువనగిరి/హైదరాబాద్:** రాష్ట్రంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. మే నెల చివరి నాటికి 80 శాతం కొనుగోళ్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులతో సమీక్షించారు. గన్నీ బ్యాగుల కొరత రాకుండా చూడాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వాహనాల విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.



## ఆ సినిమా తీసి తప్పు చేశాను.

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరలవుతున్నాయి. అందులో తన సినిమా ప్రస్థానం, చిత్రాల పట్ల తన ఆలోచనలపై కీలక విషయాలు వెల్లడించారు. ముఖ్యంగా లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ చిత్రంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. లీడర్ తర్వాత వచ్చిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, అనామిక చిత్రాల పట్ల ఆయన జడ్జిమెంట్‌పై వచ్చిన విమర్శలను శేఖర్ కమ్ముల తోసిపుచ్చారు. తాను ఒక కథకుడు, చిత్రనిర్మాతగా ఎప్పటికీ తన అంతరాత్మ ప్రబోధం మేరకే సినిమాలు చేస్తానని స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక లాభాల కోసమో, ఈఎంఐలు కట్టడానికో సినిమాలు తీయనని చెప్పారులైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఒక పొరపాటు అని అంగీకరించినప్పటికీ, అది తన జడ్జిమెంట్ లోపం కాదని, సినిమా నిర్మాణం అనేది కేవలం ఒక నిర్ణయం కాదని వివరించారు. కొంత గందరగోళం ఉన్నప్పుడు అటువంటి చిత్రాలు వస్తాయని పేర్కొన్నారు. అనామిక చిత్రం విషయానికి వస్తే, నిర్భయ ఘటనతో మహిళా సమస్యలపై తాను ప్రేరణ పొంది, ఆ చిత్రానికి శ్రీకారం చుట్టానని ఫుల్ ఒక పొరపాటు అని అంగీకరించినప్పటికీ, అది తన జడ్జిమెంట్ లోపం కాదని, సినిమా నిర్మాణం అనేది కేవలం ఒక నిర్ణయం కాదని వివరించారు. కొంత గందరగోళం ఉన్నప్పుడు అటువంటి చిత్రాలు వస్తాయని పేర్కొన్నారు. అనామిక చిత్రం విషయానికి వస్తే, నిర్భయ ఘటనతో మహిళా సమస్యలపై తాను ప్రేరణ పొంది, ఆ చిత్రానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. తెలుంచగలనని, ఆనంద్, గోదావరి, హ్యాపీ డేస్ వంటి చిత్రాలు అందుకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరూ తనను లవర్ బాయ్ దర్శకుడని పిలవడం ఇష్టం లేకపోయినా, ఈ ఫిదా కథ తనక ఉన్నాయని తెలిపారు.

శేఖర్ కమ్ముల తన తదుపరి చిత్రం ఫిదాపై పూర్తి నమ్మకంబాయిబాగా నచ్చిందని శేఖర్ కమ్ముల వెల్లడించారు. అయితే, డేట్స్ సమస్యల కారణంగా, ఎక్కువ కాలం వేచి ఉండాల్సి విజయం, బడ్జెట్, జానర్ వంటి అనేక అంశాలు వారి నిర్ణయాలపై ప్రభావం చూపుతాయని శేఖర్ కమ్ముల పేర్కొన్నారు. గతంలో సమంత-మహేష్ బాబు బ్యాక్‌గ్రౌండ్‌పై తాను చేసిన వ్యాఖ్యల కారణంగా మహేష్ బాబును కలిసేటప్పుడు కొంత భయపడ్డానని, అయితే మహేష్ బాబు చాలా కూల్‌గా, దాన్ని పెద్ద విషయంగా భావించకుండా తనను స్వాగతించారని ఆయన గుర్తు చేసుకున్నారు.తన జానర్‌కు చెందిన సినిమాలను ఒక స్టార్ అంగీకరించడం పెద్ద విషయం అని, మహేష్ బాబు నిర్ణయాన్ని చెప్పుకొచ్చారు. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమా 2012లో విడుదలైంది. 'హ్యాపీ డేస్' వంటి భారీ విజయం తర్వాత వచ్చిన సినిమా కావడంతో ఈ మూవీపై మంచి అంచనాలు ఉండేవి. కానీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇందులో అమల, శ్రియా కీలకపాత్రలు పోషించగా.. కొత్త తరం తారలతో తెరకెక్కించారు. . దాదాపు లక్ష మందిని స్క్రీనింగ్ చేసి కొత్తవారిని ఎంపిక చేయడం ఒక పెద్ద సవాల్ అని ఆయన వెల్లడించారు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో కమర్షియల్ విజయం సాధించలేదని ఆయన నిజాయితీగా ఒప్పుకున్నారు.



బిగ్‌బాస్ ఫేమ్ నైనిక ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రయాణం గురించి కీలక విషయాలను పంచుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ సెలూన్ ఏర్పాటు, సినీ పరిశ్రమలో ఆమె ఎదుర్కొన్న అనుభవాలు, భవిష్యత్ ఆకాంక్షలు ఈ చర్చలో ప్రధానాంశాలుగా నిలిచాయి. నైనిక హైదరాబాద్‌లో ఒక సెలూన్‌ను ప్రారంభించడం వెనుక తన తల్లి ప్రేరణ ఉందని తెలిపింది. తాను హైదరాబాద్‌కు షిఫ్ట్ అయినప్పుడు తన తల్లి కూడా తనతో ఉండాలని అనుకున్నారని, ఆర్థికంగా నిలబడటం కోసం తన తల్లికి కూడా ఒక పని అవసరమని భావించి ఈ ఆలోచనకు శ్రీకారం చుట్టారని నైనిక తెలిపారు. ఒక ఫ్రాంచైజీ కోసం దరఖాస్తు చేయగా, అనుకోకుండా తాను హైదరాబాద్‌కు మారిన సమయంలోనే అది ఆమోదం పొందిందని వివరించారు.ఈ సెలూన్ ఏర్పాటుకు సుమారు 70-80 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారని, ఈ మొత్తం కోసం తన తల్లి ఒడిశాలో ఉన్న ఇంటిని అమ్మి సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. ఇది తమకు చాలా పెద్ద విషయం అని, హైదరాబాద్‌లో లగ్జరీ సెలూన్ తెరవడం సవాలుతో కూడుకున్నదని నైనిక అన్నారు. ప్రస్తుత వ్యాపారంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హైదరాబాద్ తనకు మంచి మద్దతు ఇస్తుందని, భవిష్యత్తులో 3 దీఎఖ ఫ్లాట్ కొనుగోలు చేయాలని తెలిపింది. నైనిక సినీ రంగంలో అవకాశాల గురించి మాట్లాడుతూ, క్లీన్ ప్రాజెక్టులు తనకు రాలేదని వెల్లడించారు.ఈ సెలూన్ ఏర్పాటుకు సుమారు 70-80 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారని, ఈ మొత్తం కోసం తన తల్లి ఒడిశాలో ఉన్న ఇంటిని అమ్మి సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. ఇది తమకు చాలా పెద్ద విషయం అని, హైదరాబాద్‌లో లగ్జరీ సెలూన్ తెరవడం సవాలుతో కూడుకున్నదని నైనిక అన్నారు. ప్రస్తుత వ్యాపారంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హైదరాబాద్ తనకు మంచి మద్దతు ఇస్తుందని, భవిష్యత్తులో 3 దీఎఖ ఫ్లాట్ కొనుగోలు చేయాలని తెలిపింది. నైనిక సినీ రంగంలో అవకాశాల గురించి మాట్లాడుతూ, క్లీన్ ప్రాజెక్టులు తనకు రాలేదని వెల్లడించారు.కొన్ని నిర్మాణ సంస్థలు నేరుగా కాకపోయినా, కాస్టింగ్ చూసుకునే వ్యక్తుల ద్వారా "కాంప్రమైజ్" కావడానికి సిద్ధమా అనే ఆప్షన్‌ను వాట్స్ అప్ సందేశాల ద్వారా పంపేవారని తెలిపారు. రెడీ టు కాంప్రమైజ్, ఎస్ ఆర్ నో వంటి ప్రశ్నలు చాలా సాధారణం అయిపోయాయని, ఇది తమకు షాకింగ్‌గా అనిపించినా, వాటిని విస్మరించి "క్లీన్ ఏతద్వారా "కాంప్రమైజ్" కావడానికి సిద్ధమా అనే ఆప్షన్‌ను వాట్స్ అప్ సందేశాల ద్వారా పంపేవారని తెలిపారు. రెడీ టు కాంప్రమైజ్, ఎస్ ఆర్ నో వంటి ప్రశ్నలు చాలా సాధారణం అయిపోయాయని, ఇది తమకు షాకింగ్‌గా అనిపించినా, వాటిని విస్మరించి "క్లీన్ ప్రాజెక్టులు" కోసం ఎదురు చూస్తున్నానని నైనిక స్పష్టం చేశారు. సినిమాను సీరియస్‌గా తీసుకునే నిజమైన, ప్రొఫెషనల్ నిర్మాణ సంస్థలు మాత్రమే "క్లీన్" ప్రాజెక్టులను అందిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.


## హీరోల్లో ఆయనంటే హ్యాజ్ క్రష్



## అసలు ఎవరీ మంగ్లీ.. ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి

ప్రముఖ గాయని మంగ్లీ.. ఈ పేరు వినగానే ఉత్సాహభరితమైన పల్లె పాటలు గుర్తుకొస్తాయి. తాండలో పుట్టి, కష్టాలతో ఎదిగి, ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గాయని మంగ్లీ ప్రస్థానం నిజంగా స్ఫూర్తిదాయకం. మంగ్లీ అసలు పేరు సత్యవతి రాథోడ్. అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం బచ్చినేపల్లి తాండలో ఒక నిరుపేద బంజార కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటీ నుంచే సంగీతంపై ఆసక్తి పెంచుకున్న ఆమె, ప్రాథమిక విద్యను తన తాండలోనే ఐదవ తరగతి వరకు పూర్తి చేశారు. ఆ తర్వాత ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు. ఈ సమయంలోనే ఆమె ప్రతిభను గుర్తించిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించింది.ఆర్థిక సహాయంతో మంగ్లీ తిరుపతిలో కర్ణాటక సంగీతాన్ని అభ్యసించారు. పదవ తరగతి సంగీతంపై పట్టు సాధించాలనే లక్ష్యంతో, తిరుపతిలోని సంగీత విద్యాలయంలో కూడా లోతైన శిక్షణ పొందారు. ఈ దశలోనే ఆమె గాత్రం మరింత మెరుగుపడింది. మంగ్లీ ప్రస్థానంలో కీలక మలుపు "తీన్మార్" ఫోక్ ప్రోగ్రామ్. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఆమె టీవీ ప్రేక్షకులకు సుపరిచితమయ్యారు. పల్లె పాటలకు కొత్త ఉత్సాహాన్ని జోడిస్తూ, ఆమె గాత్రం త్వరగానే ప్రజల్లోకి వెళ్లింది. జానపద గీతాలతో ప్రారంభమైన ఆమె ప్రయాణం.. తర్వాత సినీ రంగంలోకి దారి తీసింది. పండుగ పాటలు, బతుకమ్మ గీతాలు, భక్తి గీతాలతో మంగ్లీ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆమె పాడిన పాటలు యూట్యూబ్ వంటి డిజిటల్ వేదికలపై కోట్ల వ్యూస్ సాధించి, ఆమెను మరింత ప్రజాదరణ పొందేలా చేశాయి.

## ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని

## జయం సినిమాకు నాకు ఇచ్చిన రెమ్యునరేషన్ అంతే




నటుడు గోపీచంద్ సినిమాలకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. తొలి వలపు సినిమాతో హీరోగా పరిచయమైన ఆయన.. ఆతర్వాత విలన్ పాత్రలలోనూ కనిపించారు. సూపర్ హిట్ జయం సినిమాతోపాటు నిజం చిత్రంలోనూ విలన్ పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచారు. ఆ తర్వత యజ్ఞం మూవీతో హీరోగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఇప్పటికీ హీరోగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలి నాళ్ళ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన సినీ ప్రస్థానంలో తన తొలి చిత్రమైన జయం కోసం అందుకున్న పారితోషికం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. జయం సినిమాకు గాను తనకు 11,000 రూపాయలు రెమ్యూనరేషన్ లభించిందని గోపీచంద్ పేర్కొన్నారు.ఈ మొత్తం గురించి ప్రస్తావించినప్పుడు, మొదట తనకు 11,000 రూపాయలు ఎందుకో అర్థం కాలేదని, ఏం చేయాలో తెలియలేదని అన్నారు. అయితే, తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని హీరో గోపిచంద్. మొదట్లో విలన్ పాత్రలతో అదరగొట్టిన ఆయన.. ప్రస్తుతం హీరోగా తనదైన ముద్ర వేశారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యక్ చిత్రాలతో అలరిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జయం సినిమాకు తన పారితోషికం గురించి వెల్లడించారు. ఆ మొత్తాన్ని ఎలా ఖర్చు చేశాను అనే విషయాన్ని వెల్లడించారు.అది దర్శకుడు తేజ అదృష్ట సంఖ్య కావడంతో ఆ పారితోషికం లభించిందని తర్వాత తెలిసిందని గోపీచంద్ వివరించారు. అప్పుడు ఆ పక్కన ఇంకో సున్నా ఉండొచ్చు కదా అనిపించిందని సరదాగా గుర్తు చేసుకున్నారు. తన మొదటి సంపాదన కాబట్టి, ఆ డబ్బును తీసుకువెళ్లి ఇంట్లో జాగ్రత్తగా పెట్టుకున్నానని ఆయన తెలిపారు.డైరెక్టర్ తేజ దర్శకత్వంలో 2002లో విడుదలైన 'జయం' సినిమా టాలీవుడ్‌లో ఒక సంచలనం. ఈ సినిమాతోనే నితిన్ హీరోగా పరిచయం కాగా, గోపిచంద్ విలన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈ సినిమాలో గోపిచంద్ పోషించిన 'రఘు' పాత్ర ఆయన కెరీర్‌ను మలుపు తిప్పింది. అంతకుముందు 'తొలివలపు' సినిమాతో హీరోగా పరిచయమైనా అది ఆశించిన విజయం సాధించలేదు. దీంతో దర్శకుడు తేజ అడిగిన వెంటనే, రెమ్యునరేషన్ గురించి పెద్దగా ఆలోచించకుండా గోపిచంద్ ఈ ప్రాజెక్ట్‌కు సైన్ చేశారు. డబ్బు కంటే కూడా ఆ పాత్ర తెచ్చిన గుర్తింపే ఆయనకు పెద్ద ఆస్తిగా మారింది.